

నట శిక్షణ

# నాటక శైలి






"ప్రయోగాత్మక నాటక చక్రవర్తి"

Er. కొత్తపల్లి బంగార రాజు

( రారాజు )





54

నటాలి

(Experimental Theatre Centre)

ప్రచురణలు

నట శిక్షణ

# నాటక శైలి

**Er.** కొత్తపల్లి బంగార రాజు (రారాజు)

ప్రతుల కాలం - 0 / 201

పుస్తక రూపం - 19 ఆగస్టు 2010 ( రారాజు 39 వ పెళ్లిరోజు)

- మా మనుమరాలు శ్రీ కీర్తి 8 వ, జన్మదినం.

ప్రతులు - కోరిక మీద కావలసి నన్ని-

వెల - **5 0** రూ.లు

హక్కులు - సర్వ హక్కులు రచయితవి.

మనవి -" నాటక సమాచారం పంపండి! నాటక గ్రంథ రచనకు సహకరించండి! "

-" నాటక గ్రంథాలు కొని, చదవండి! నాటకరంగ ప్రగతికి సహకరించండి! "

-" నాటక రంగానికి ప్రచారం తక్కువని మర్చిపోకుండా సహకరించండి! "

-"మీ అమూల్యమైన సూచనలు,సలహాలు వ్రాసి, నటాలికి సహకరించండి!"

ప్రతులకు - రచయిత / కన్వీనర్ / డైరెక్టర్ ( 'నటాలి' )& పోస్టల్ ట్యూషన్

**MIG - II A 287 (VUDA Colony), Vinayak Nagar ,**
**PEDA GANTYADA (PO), Visakhapatnam-530 044**
**Res. Ph. (0891) 2516758.Cell No. 934 72 688 60**

చేత - నటాలి

**(Experimental Theatre Centre)**



' నటాలి ' నట శిక్షణాలయంలో పోస్టల్ ట్యూషన్ కలదు-ఈ అవకాశమే మీ అదృష్టం !!!

---

నట శిక్షణ

# నాటక శైలి

Er. కొత్తపల్లి బంగార రాజు (రారాజు)

---

విషయసూచిక


| | | | |
|---|---|---|---|
| ప్రణతి (ఓం) | - | శ్రీ లక్కాకుల సుబ్బారావు | 5 |
| ప్రయోగమే యోగం! | - | Er. కొత్తపల్లి బంగార రాజు | 10 |

---

| | | |
|---|---|---|
| 1) నవీన సాంప్రదాయవాదము | (NEOCLASSICISM) | 11 |
| 2) కాల్పనిక వాదం / కాల్పనికోద్యమము | (ROMANTICISM) | 13 |
| 3) వాస్తవికతావాదం / వాస్థవికతా స్వభావవాదము | (REALISM) | 16 |
| 4) సహజవాదం / స్వాభావికతావాదము | (NATURALISM) | 22 |
| 5) ప్రతీక వాదము | (SYMBOLISM) | 28 |
| 6) అనుభావన వాదం / అనుభూతి వాదం | (IMPRESSIONISM) | 37 |
| 7) ఆనాగత / భవిష్య వాదం | (FUTURISM) | 39 |
| 8) నిర్మాణ వాదం | (CONSTRUCTIVISM) | 41 |
| 9) అధివాస్తవికవాదము | (SURREALISM) | 43 |
| 10) భావ ప్రకటన వాదం / విభావనా వాదం | (EXPRESSIONISM) | 46 |
| 11) రంగస్థలీకరణ వాదం | (THEATRICALISM) | 55 |
| 12) డాడా వాదం | (DADAISM) | 59 |
| 13) యథార్థస్థితి వాదం | (EXISTENTIALISM) | 61 |
| 14) అనిబద్ధతా వాదం | (ABSURDISM) | 65 |
| 15) రూప వాదం | (FORMALISM) | 71 |
| 16) పరిఆధునికతావాదం | (POSTMODERNISM) | 73 |

**శ్రీ లక్కాకుల సుబ్బారావు**
ప్లాట్ నెం-6, రోడ్డు నెం.4
సుభద్రానగర్, వనస్థలిపురం,
హైదరాబాద్-500 070
ఫోన్: (040) 240 250 26



## ప్రణతి (ఓం)

"కావ్యేషు నాటకం రమ్యం"
"నాటకాంతంహి సాహిత్యం"

సాహిత్యంలో నాటకానికి, ఆది నుండి విశిష్టమైన స్థానం వున్నది. కారణం - ఒక దృశ్య కావ్యం. "దృశ్యకావ్యాలు" పండిత పామర జనరంజకాలు. మిగతా సాహితీ ప్రక్రియలు కేవలం శ్రవ్యకావ్యాలు మాత్రమే! అవి, చదువుకున్న వారికే పరిమితం.

విదేశీ భాషల్లో, ముఖ్యంగా, ఆంగ్లంలో అనేక నాటకాలున్నాయి. మరి మనకో- అనగా, భారతీయులకో? ప్రాచీనకాలంలో భారతీయులందరిదీ సంస్కృతభాషయే. వేదాలు, ఉపనిషత్తులు, స్మృతులు, ఇతిహాసాలు, పురాణాలు, కావ్యాలు, ప్రబంధాలు, అన్నీ సంస్కృతంలోనే వున్నాయి. అలాగే ప్రాచీనకాలంలో- అనగా, క్రీస్తుకు పూర్వమే, దేవభాషలో, అద్భుతమైన నాటకాలు- రాజుల ఆశ్రయంలో వచ్చాయి. మహాకవి కాళిదాసు, భాసుడు, భవభూతి, శ్రీహర్షుడు, మొదలైన వారంతా, గొప్పనాటకాలు, వెలయించిన వారే!

నాటక రచన, ప్రయోక్తలలో, ముఖ్యంగా ఆంగ్లంలో, ప్రపంచ ఖ్యాతిగాంచిన మహారచయిత షేక్స్పియర్. ఆయన 16 వ శతాబ్దానికి చెందిన వాడే! ఆంగ్లంలోనే కాక, ఫ్రెంచ్, జర్మన్, మరి యితర విదేశీ భాషలలో కూడా, అనేక మంది కవులు, గొప్పనాటకాలను, కాలాను గుణ్యంగా రచించి, ప్రయోగాత్మకంగా ప్రదర్శించారు. ప్రదర్శిస్తున్నారు. విదేశాలతో పోల్చుకున్నప్పుడు మనం చాలా వెనకబడే వున్నాం.

ముఖ్యంగా, తెలుగు నాటకరంగం, కన్నడ, తమిళ, మహారాష్ట్ర, బెంగాలీ, హిందీ, నాటక రంగాలతో పోల్చుకున్నప్పుడు - మనం 'తొలి మెట్టు' లోనే వున్నాం. అనగా, చాలా ప్రాథమిక దశలోనే వున్నాం. అందుకు కారణాలు ముఖ్యంగా, తెలుగులో, ప్రబంధాలు, పద్యకావ్యాలు వచ్చిన విధంగా, నాటకాలు రాకపోవడమే. దాదాపు 19 వ శతాబ్దము చివరివరకూ - మనం, వీధి నాటకాలు, తోలు బొమ్మలాటలు, హరికథ, బుర్రకథ, యక్షగానాలతోనే సరిపెట్టుకున్నాం. 1860 సం॥ తర్వాతనే తెలుగు సాహిత్యంలో చెప్పుకోదగిన నాటకాలొచ్చాయి. అది కూడా ఆంగ్ల భాషా సాహిత్య ప్రభావంవల్లనే!

---

## కాల్పనిక వాదం / కాల్పనికోద్యమము (ROMANTICISM)

---

'కాల్పనిక వాద' (ROMANTIC) నాటకంలో, మనం ఏ విధంగా ఉండాలని అభిలషిస్తామో ఆ విధంగా జీవితం చూపిస్తుంది. భాష అందం (BEAUTIFUL) గా ఉంటుంది, తరచుగా కవిత్వధోరణి (POETRY) ఉంటుంది; పాత్రలు సాధారణంగా గొప్పతనము (NOBILITY) కలిగి ఉంటాయి లేక సాంఘికంగా ఉన్నత స్థితి (HIGH SOCIAL POSITION) లో ఉంటాయి; దృశ్యబంధ నిర్మాణము (SETTING) ఒక శ్రేష్ఠమైన (IDEAL) నిర్ణీత స్థలము (SPOT) గా ఉంటుంది, కాలానికి (TIME) మరియు స్థలానికి (SPACE) చాలా దూరముగా ఉంటుంది, అక్కడ కలలు నిజమౌతాయి. 19 వ శతాబ్ధము మధ్య కాలం వరకూ ఎక్కువగా కాల్పనిక వాదం (ROMANTIC) గా నాటకాలు ఉండేవి.

'కాల్పనిక వాదం' (ROMANTICISM) 19 వ శతాబ్దం యూరోపియన్ ఉద్యమము. ఇది నవీన సాంప్రదాయం (NEOCLASSIC), రూప వాదం (FORMALISM) నకు దూరంగా ఉంది, మరియు బాహ్య పరిమాణపు గొప్ప ఆశలు (OUTSIZED PASSIONS), ప్రత్యేకముగా ఆకర్షించునవి (EXOTIC), మరియు వింతైన కథలు (GROTESQUE STORIES), శృంగారమైన రచన (FLORID WRITING), మరియు ప్రపంచపు దృక్పథం (WORLD VIEWS) ను అంతా పరివేష్టించుట (ALL-ENCOMPASSING) వైపుకు దగ్గరగా ఉండును. తర్వాత శతాబ్ధంలో వాస్తవికతావాదం (REALISM) దాని స్థానము నుంచి వెళ్లగొట్టింది, 'కాల్పనిక వాదం' (ROMANTICISM) ప్రస్తుత కాలంలో గ్రాండ్ ఒపెరా (GRAND OPERA) లలోనే ముఖ్యంగా బ్రతికి ఉంది.

'కాల్పనిక వాదం' (ROMANTICISM) - సాహిత్యంగా మరియు నాటకీయంగా 19 వ శతాబ్ధంలోవచ్చిన ఉద్యమము (MOVEMENT), నవ్య సంప్రదాయ వాదం / నవ్య ప్రామాణిక వాదము (NEO-CLASSICISM) ను ఖండిస్తూ అందుకు ప్రతిచర్యగా వృద్ధిచెందినది.

సడలియున్న (LOOSE), ఉపాఖ్యానము (EPISODIC) గా ఉన్న షేక్స్పియర్ నాటకాల నిర్మాణము (STRUCTURE) ను అనుకరించడం, కాల్పనిక వాదులు అన్ని నిబంధనల నుంచి రచయితకు స్వేచ్ఛకోసం ఎలుగెత్తిచాటారు, అన్ని సృష్టులకు మూలమైన కళాత్మక మేధావి (ARTISTIC GENIUS) చైతన్యమునకు సంకెల్లు లేకుండా స్వేచ్ఛకలిగేటట్లు చూశారు. వారు నాటకం లోపలి విషయం కంటే భావస్థితి (MOOD) మరియు వాతావరణము (ATMOSPHERE) ల మీద ఎక్కువగా ఒత్తి చెప్పారు, కాని వారికి ఇష్టమైన నాటక ముఖ్యభావము / కథావస్తువు (THEME) లలో ఒకటి, మానవమాత్రుల ఆత్మసంబంధమైన /

ఫలోన్ముఖమయ్యే ముందు ఫ్రాన్స్‌లోనూ రోమాంటిసిజం వికాసవంతంగానే సాగింది; ఈ రోమాంటిక్ ప్రక్రియ నుండే 'మెలోడ్రామా' అవతరించింది. శ్రోయిడర్ (SCHROEDER) అనే నటుడు 'షేక్స్పియర్' ను జర్మన్ దేశానికి పరిచయం చేశాడు. క్రమక్రమంగా జర్మనీలో రోమాంటిక్ ఉద్యమం వేళ్ళూనుకుంది.

'నవ్య సంప్రదాయవాదా' నికి వ్యతిరేకంగా తల ఎత్తిన ధోరణి 'రొమేంటిసిజం'. మనిషిలో, సర్వసామాన్య వ్యవహారాల్లో, అనుక్షణం జరిగే సంఘటనల్లో అనంత సౌందర్యాన్ని వీక్షించటం 'కాల్పనికవాద' ముఖ్యసూత్రం. ఈవాదం హేతువుకన్నా అనుభూతికి ప్రాధాన్యత నిస్తుంది. అందుకే భావ సంవేదనకు పర్యాయ పదంగా 'రొమేంటిసిజం'ను పేర్కొన వచ్చును. ఫ్రాన్స్‌లో విప్లవం, నెపోలియన్ కాలంలో వినూతన పరిణామాలు 'కాల్పనిక వాదం' తలెత్తడానికి కారణం అయ్యాయి.

'కాల్పనిక వాదం' లో విషాద నాటకాలకు ఉదాహరణ: విక్టర్ హ్యూగో రచించిన "హెర్నాని"; ఎడ్మండ్ రోస్టెండ్ రచించిన "సిరానో ద బెర్గెరాక్"; మరియు షేక్స్పియర్ (SHAKESPEARE) "హెమ్లెట్" (HAMLET), "మెక్‌బెత్" (MACBETH), "ఒథెల్లో" (OTHELLO), "కింగ్ లియర్" (KING LEAR) మొ॥వి.

'కాల్పనిక వాదం' లో హాస్య నాటకాలకు ఉదాహరణ: షేక్స్పియర్ (SHAKESPEARE), "యాజ్ యు లైక్ ఇట్" (AS YOU LIKE IT), "టెల్ఫ్త్ నైట్ " (TWELFTH NIGHT) "మిడ్‌సమ్మర్ నైట్స్ డ్రీమ్" (MIDSUMMER NIGHT'S DREAM); గోల్డ్‌స్మిత్ " షి స్టూప్స్ టు కాంకర్" (SHE STOOPS TO CONQUER), మొ॥వి.

---

---

## వాస్తవికతావాదం / వాస్థవికతా స్వభావవాదం (లోకధర్మి) (REALISM)

---

వాస్తవికతావాదము (REALISM) 19 వ శతాబ్ధము చివరిలో సాహిత్యం (LITERARY) మరియు నాటకరంగం (THEATRICAL) లో వచ్చిన ఉద్యమముగా ప్రారంభమైంది, ప్రకృతి (NATURE) కి లేక వాస్తవిక జీవితము (REAL LIFE) నకు విశ్వాసము (FIDELITY) తో కథా విషయాలు (SUBJECTS) ఉపయోగించేచి (TREAT) ప్రయత్నము (ATTEMPTED) చేసింది. విస్తృతంగా చెప్పాలంటే, వాస్తవికతావాదం (REALISM) నిజ జీవితంలో మూలాలను గమనించే మనుష్యులకు, సంఘటనలకు అనుగుణమైన వాటిని రంగస్థలము మీద ప్రదర్శించే ప్రయత్నం చేస్తుంది.

వాస్తవికతావాద (REALISTIC) నాటకములో జీవితాన్ని యథాతథంగా ఉన్నది ఉన్నట్లు చిత్రించ బడుతుంది - అలా అవసరం లేనప్పటికి, తరచుగా అందహీనమైన (UGLY), నీచమైన (SORDID) మరియు నిరుత్సాహమైన (UNHAPPY) వాటిని చిత్రించును.

చేర్పడమైనది. ఈ వంద సంవత్సరాలలో తక్కిన రూపాల నుంచి తరచుగా సవాళ్లు వచ్చినా వాటిని లెక్కచేయకుండా, వాస్తవికతావాదం (REALISM) సమకాలీనమైనవాటిని తట్టుకొని, ముఖ్యమైన రూపంగా నిలిచింది. వాస్తవికతావాద (REALISTIC) నాటకము, పోల్చిచూస్తే ఆధునికము అయినప్పటికి, ఇప్పుడు సాధారణ రకమైన రంగస్థలం మరియు స్క్రీన్ ప్లే (SCREEN PLAY) "ప్రకృతికి దర్పణం పడుతుంది" (HOLDING THE MIRROR UP TO NATURE) గా ప్రపంచవ్యాప్తంగా ఉంది.

మనసులో పొంగి పొరలే భావాలను ఉద్రేకంతో నిజాయితీతో వివరించేది మెలోడ్రామా. ఆ భావాలను వాస్తవిక దృష్టితో రూపకల్పన చేసేది రియలిజం. ఒకే భావంతో ఒకే చట్రంలో బిగింపబడ్డ కథ నుండి "సత్యమే వర్థిల్లాలి, త్యాగమే ఫలించాలి" అన్న సిద్ధాంతం నుండి (మెలోడ్రామా) క్రమేణా విడివడి రచయిత, తన చుట్టూ వున్న ప్రపంచాన్నీ దాని గమనాన్ని పరిశీలించిన బలం వల్ల, అతని భావాభిరుచుల్లోనూ మార్పు వచ్చింది. ఆదర్శ పాత్రల స్థానే వాస్తవిక పాత్రలు, కృత్రిమ విలువల స్థానే సామాజిక సమకాలీన స్థితిగతులు, వీటి ప్రస్తావనలు వెలుగులోకి వచ్చినాయి.

***తెలుగులో ఈ తరహా నాటకాలకు ఉదాహరణ***: ఇబ్సన్ ప్రభావంతో నాటక రచనలు చేసిన తొలి నాటక కర్తలు పి.వి. రాజమన్నార్ ('తప్పెవరిది?', 'ఏమి మగవాళ్లు','నిష్ఫలం'); గుడిపాటి వెంకట చలం ('శశాంక', 'మంగమ్మ'); నార్ల వెంకటేశ్వర రావు ('ప్రారబ్ధం') మొ॥వారు. (రారాజు 8 వ తరగతి చదివే రోజుల్లో 'ప్రారబ్ధం' నాటికలో కృష్ణమూర్తి పాత్ర ధరించారు.)

గురజాడ 'కన్యాశుల్కం', ఆత్రేయ 'ఎన్.జి.వో', పినిశెట్టి శ్రీరామమూర్తి 'పల్లెపడుచు' మరియు 'అన్నాచెల్లెలు'; సి.యస్.రావు 'ఊరుమ్మడి బతుకులు', రాచకొండ విశ్వనాథశాస్త్రి 'నిజం', 'తిరస్కృతి' మొ॥వి. (రారాజు 'తిరస్కృతి' లో మోహన్‌బాబు పాత్ర ధరించారు. ఏ.యూ. యాక్టింగ్ క్లాస్.)

జే.యమ్. సింజ్ ఆంగ్ల నాటకం "రైడర్స్ ఆఫ్ ది సీ" ప్రభావంతో గణేష్ పాత్రో రచించిన "కొడుకు పుట్టాలి", వాస్తవికవాదానికి ఉదాహరణ. ఇందులో పాత్రలకు తీర ప్రాంత ప్రజల స్థానిక భాషనే వాడారు.

---

---

## సహజవాదం / స్వాభావికతావాదం / యదార్థవాదం (NATURALISM)

---

స్వాభావికతావాదము (NATURALISM)- 19 వ శతాబ్దము చివరిలో వచ్చిన సాహిత్యోద్యమము, వ్యక్తుల (PERSONS) ను మరియు వస్తువుల (OBJECTS) ను, వాటిని మామూలు (ORDINARY)గా, నిత్యజీవితంలో రూపాలు (FORMS)గా ఎంత వీలైతే అంత దగ్గరగా ప్రదర్శించడం (PRESENTATION) మీద నొక్కి చెబుతుంది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Nataka+Saili**

* * *